సీ ఫుడ్ ఫెస్టివల్‌ను జయప్రదం చేయండి

నెల్లూరు అర్బన్, ఆగష్టు 9,ప్రభాతవార్త ఈనెల 11,12,13వ తేదీల్లో నెల్లూరులోని శ్రీ కస్తూరిదేవి గార్డెన్స్‌లో మత్స్యశాఖ, భూమి ఆర్గానిక్ సంస్థ ఆధ్వర్యంలో జరుగు సీ ఫుడ్ ఫెస్టివల్‌ను జయప్రదం చేయాలని కోరుతూ వీఆర్‌సీ సెంటర్ నుంచి కస్తూరిదేవి గార్డెన్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రారంభానికి విచ్చేసిన జేసీ కూర్మనాథ్‌కు భూమి ఆర్గానిక్ సంస్థ ఎండీ రఘురామ్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. డీకేడబ్ల్యూ, విక్రమ సింహపురి, ఫిషరీస్ కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్న ర్యాలీలో ఫిష్ ఆంధ్ర నినాదాలతో ఆయా పరిసరాలు మార్మోగాయి. చేపలు, రొయ్యలు వంటి సముద్ర ఉత్పత్తులు వల్ల ఆరోగ్యానికి మంచిదనే నినాదాలు చేసుకుంటూ ఉత్సాహంగా ర్యాలీ కొనసాగింది. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ మీడియాతో మాట్లాడుతూ విస్తారమైన తీర ప్రాంతం జిల్లా సొంతమని, అందుకనుగుణంగా సముద్ర ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం ఫిష్ ఆంధ్రా నినాదంతో మత్స్యకారుల అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ఎన్నో పోషక విలువలు, మాంసకృతులు అత్యధికంగా లభించే చేపలు, రొయ్యలు తదితర సముద్ర ఉత్పత్తులను ఆహారంలో భాగంగా చేసుకోవాలన్నారు. ఆక్వా రంగంలో ప్రసిద్ధి గాంచిన మన నెల్లూరు జిల్లాలో సముద్ర ఉత్పత్తుల వినియోగం మరింతగా పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈనెల 11,12,13వ తేదీల్లో శ్రీ కస్తూరిదేవి గార్డెన్స్‌లో జరుగు సీఫుడ్ ఫెస్టివల్‌ను జయప్రదం చేయాలని కోరుతూ ఈ సీఫుడ్ ఫెస్టివల్‌లో వివిధ రకాలైన చేపలు, రొయ్యలు, పీతలతో చేసిన పసందైన వంటకాలు ఆహార ప్రియులను ముఖ్యంగా మాంసాహార ప్రియులను అలరిస్తాయన్నారు. ఈ ర్యాలీలో మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు, నాబార్డ్ డీజీఎం రవిసింగ్, బీసీ సంక్షేమాధికారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సీడీఎంఏ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కమీషనర్

నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 9,ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమీషనర్ అండ్ డైరక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పి.కోటేశ్వరరావు నిర్వహించిన వీడియో కాన్ఫెరెన్స్‌లో నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ పాల్గొన్నారు. నగరపాలక సంస్థలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫెరెన్స్‌లో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. జగనన్నకు చెబుదాం, ఆస్తిపన్ను, మంచినీటి సరఫరా అనుమతులు లేని కట్టడాలు, జగనన్న శాశ్వత భూ హక్కు పథకం, రీ సర్వే విధానం, క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) కార్యక్రమం, సీజనల్ వ్యాధులు, కోర్టు కేసులు, మురుగునీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు భూ సేకరణ, టిడ్కో గృహాలు వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. అలాగే వీడియో కాన్ఫరెన్స్‌లో నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ శర్మద, డిప్యూటీ కమీషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్, ఇతర విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

జీవవైవిధ్య పరిరక్షణకు పాటుపడాలి- జడ్పీచైర్‌పర్సన్

నెల్లూరు అర్బన్, ఆగష్టు 9,ప్రభాతవార్త జీవవైవిధ్య పరిరక్షణకు పాటుపడాలని జడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. స్థానిక జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో బయోడైవర్సిటీ కమిటీ సమావేశంను బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ సృష్టిలోని వివిధ జీవరాశులలో ఉన్న వైవిధ్యమే జీవ వైవిధ్యమని, నా ప్రగాఢ విశ్వాసము, మూడు కోట్లకు పైగా జాతులకు చెందిన చెట్లు, చేమలు, వన్యప్రాణులు, సూక్ష్మజీవరాశులు మానవునితో కలిఇ యుగ యుగాలుగా సహజీవనం చేస్తున్నాయి. ప్రకృతిని, సాంప్రదాయక విజ్ఞానాన్ని రక్షిస్తే జీవ వైవిధ్యాన్ని, మానవ మనుగడను రక్షించినట్లే అని ఆర్యోక్తి. ఆహారం, బట్టలు, ఉండటానికి నీడ, అలంకరణకు, వాధ్యలు చికిత్సకు మందులు, ఆధ్యాత్మిక, ఆర్థిక శాస్త్ర విజ్ఞాన, సాంకేతిక అవసరాలకు జీవ వైవిధ్యం ఎంతో కీలకమైందని మనం తినే ఆహారాన్ని 97శాతం మొక్కలు 3 శాతం జంతువులు అందిస్తున్నాయన్నారు. ప్రస్తుత రాబోయే ఆహార అవసరాలకు తీవ్రమైన ప్రాణాంతక వ్యాధుల చికిత్సకు ఔషధ మొక్కలు, సముద్ర జీవరాశుల ద్వారా మాత్రమే మనకు సమకూరుతాయి. జీవ వైవిధ్యాన్ని కాపాడటానికి భారత ప్రభుత్వం జీవ వైవిధ్య చట్టాన్ని 2002లో సంవత్సరంలో తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ చట్టంలో ప్రధానంగా 3 అంశాలు మనమందరం గమణించాలన్నారు. జీవవైవిధ్య వనరులను సుస్థిర పద్ధతులలో ఉపయోగించుకొనుట, జీవ వనరుల వినియోగం ద్వారా వచ్చే ప్రయోజనాన్ని అందరికి పంచుట, జాతీయ స్థాయిలో జాతీయ జీవ వైవిధ్య మండలి, జీవ వైవిధ్య పరిరక్షణకు సూచనలు, సలహాలు ఇస్తుంది. నిబంధనలు జారీ చేస్తుందన్నారు. రాష్ట్ర స్థాయిలో 2006వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఏర్పాటు చేయబడిందన్నారు. రాష్ట్రంలోని జీవ వైవిధ్యాన్ని కాపాడానికి రాష్ట్ర మండలిచే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని స్థానిక సంస్థలలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు ఏర్పాటు చేయబడినవని, మన రాష్ట్రంలో పంచాయతీ రాజ్, పురపాలక శాఖ సహాయసహకారాలతో మొత్తం 14,157 లోకల్ బాడీలతో కమిటీలను జిల్లా, మండల, మున్సిపాలిటీ, గ్రామ స్థాయిలో ఏర్పాటు చేయబడిందన్నారు. ఈ జీవవైవిధ్యాన్ని కాపాడటంలో మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుటుంబ సభ్యులకు పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడంలో వారు ఎక్కువ శ్రద్ద వహిస్తారన్నారు. అందువలన, లబ్దిదారులను ఎంపిక చేసేటప్పుడు మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ జీవవైవిధ్యాన్ని కాపాడటంలో ప్రముఖ పాత్ర పోషించి, ప్రకృతిని, ప్రకృతిపై ఆధారపడి బ్రతికే, ప్రతి జీవరాశులను కాపాడుకుందామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ, జేడీ, ఫిషరీస్, ఏడీ అగ్రికల్చర్, డీకే డబ్ల్యూ కాలేజీ ప్రిన్సిపాల్, ఇతర అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట మహిళల నిరసన



వింజమూరు,ఆగస్ట్9ప్రభాతవార్త: పంచాయతీ పరిధిలోని గంగమిట్టకు చెందిన ముస్లింమైనార్టీ మహిళలు బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసనకు దిగారు. గంగమిట్ట ప్రాంతంలో విద్యుత్‌కోతల గురించి ప్రశ్నించేందుకు మంగళవారం రాత్రి ట్రాన్స్‌కో కార్యాలయం వద్దకు వెళ్ళిన తమను పోలీస్‌కానిస్టేబుల్ ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్‌వద్దకు వచ్చి విద్యుత్ కోతలగురించి సిబ్బందిని అడుగుతున్న సమయంలో కానిస్టేబుల్ అసభ్య పదజాలంతో దూషించాడని ఎస్ఐ కోటిరెడ్డికి ఫిర్యాదు చేశారు. మహిళలు మాట్లాడుతూ తమ ప్రాంతంలో నిత్యం విద్యుత్‌కోత అధికం కావడంతో ఒకవైపు ఉక్కపోత, దోమల దాడికి వృద్ధులు, చంటి బిడ్డలతో తల్లడిల్లిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో మహిళలు తమ ప్రాంత పురుషులతో కలసి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన గళం విన్పిస్తూ విద్యుత్‌కోతలను ఎందుకు విధిస్తున్నారని సిబ్బందిని నిలదీస్తున్న సమయంలో విషయం తెలుసుకున్న కానిస్టేబుల్ కృష్ణ నాలుగునెలలుగా కరెంట్ లేకపోతే (అసభ్యపదజాలంతో) ఇప్పుడు ఎందుకు వచ్చారంటూ దురుసుగా ప్రవర్తించాడని దాంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిందని, పక్కనే హోంగార్డు మాధవ ముస్లింలకు సర్ధిచెప్పడంతో కొంతమేర సద్దుమణిగారు. బుధవారం పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతూ కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని మహిళలు నినాదాలు చేశారు. తమకు జరిగిన అవమానం భరించలేనిదంటూకన్నీటి పర్యంతమయ్యారు. దాంతో ఎస్ఐ కోటిరెడ్డి స్పందించి జరిగిన విషయాలను ఉన్నతాధికారులకు తెలియజేశామని వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో గంగమిట్ట మాజీ ఎంపిటిసి సభ్యులు తాటిచెట్ల కాలేషా, స్థానిక ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, వైసిపి మండల మాజీ కన్వీనర్ మలిరెడ్డి విజకుమార్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

గంగమిట్ట విద్యుత్‌కోతలపై గళమెత్తిన మహిళలు పంచాయతీ పరిధిలోని గంగమిట్టలో నెలకొన్న విద్యుత్ కోతలపై మహిళలు సబ్‌స్టేషన్ వద్ద ముక్తకంఠంతో సమస్యలపై గళమెత్తారు. మాజీ ఎంపిటిసి సభ్యులు కాలేషా ఆధ్వర్యంలో మహిళలు బుధవారం ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రాంతం 2వేల జనాభా కలిగి ఉందని ఇక్కడ డ్రైనేజీ కాలువలు సక్రమంగా లేక రోడ్డుపైకి మురుగునీరు ప్రవహిస్తూ దోమలు అధికంగా ఉండడంతో విద్యుత్ కోతలు నిరంతరాయంగా ఉండడంతో తమ బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. ఈసందర్భంగా ట్రాన్స్‌కో ఎఇ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆప్రాంతంలో అధికలోడు సమస్యతో ఫీజులు నిలవడం లేదన్నారు. దాంతో విద్యుత్ సరఫరాలో లోపాలు ఉండడాన్ని గమనించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడంతో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేశారని వారం రోజుల్లో విద్యు త్ సమస్యను తీరుస్తామని ఆయన తెలిపారు. ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, ముస్లిం మైనార్టీ నేత ఖాజావలి , మహిళలు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయం

నెల్లూరుటౌన్, ఆగస్టు 9, ప్రభాతవార్త: గిరిజనుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఐటీడీఏ కార్యాలయం నుండి కస్తూరిబా కళాక్షేత్రం వరకు పెద్ద ఎత్తున ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. బుధవారం ఉదయం నెల్లూరు నగరంలోని శ్రీ కస్తూర్బా కళాక్షేత్రంలో గిరిజన సంక్షేమ శాఖ, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని మంత్రి కాకాణి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, వెన్నెలకంటి రాఘవయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలు ముఖ్యంగా గిరిజనుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. కల్మషం లేని, స్వచ్ఛమైన మనస్సు కలిగిన వర్గం ఏదైనా ఉందంటే అది గిరిజన వర్గమని, ఆ వర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ఆలోచన చేయని విధంగా గిరిజన వర్గానికి చెందిన వారికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నేను జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న సమయంలో జిల్లాలో అన్ని గిరిజన కాలనీల్లో మంచినీటి పథకాల ఏర్పాటుకు భూ సేకరణ, టిడ్కో గృహాలు వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. అలాగే వీడియో కాన్ఫరెన్స్‌లో నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ శర్మద, డిప్యూటీ కమీషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్, ఇతర విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

రెవెన్యూ సదస్సును జయప్రదం చేయండి - ఎమ్మెల్యే

అనుమసముద్రంపేట,ఆగస్ట్9ప్రభాతవార్త: ఆత్మకూరులోని శ్రీధర్‌గార్డెన్స్‌లో గురువారం ఉదయం 10గంటలకు రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాద్‌రావ్ అధ్యక్షతన జరిగే రెవెన్యూ సదస్సును జయప్రదం చేయాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి కోరారు.ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల రెవెన్యూ అధికారులు, వైసిపి నాయకులు, ఎంపిటిసి సభ్యులు, జడ్పీటిసి సభ్యులు, ఎంపిపిలు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు హాజరై సదసుసను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఒక్క గిరిజన కుటుంబం ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకున్నప్పుడే సాధ్యమవుతుందన్నారు. శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నమ్మకానికి ప్రతీక ఆదివాసులని, నవీన నాగరికతల్లో కొన్ని మార్పులు వచ్చి అభివృద్ధి చెందడం జరుగుతుందని, కానీ ఆదివాసుల్లో ఇప్పటికీ వారి ఆచార వ్యవహారాలను పాటిస్తూ మార్పు లేకుండా కొనసాగుతున్నారని, వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుతున్న 10వ తరగతిలో 500 పైన మార్కులు సాధించిన 9 మంది విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఈవో మందా రాణి, జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, ఐసీడీయస్ పీడీ హేన సుజన, డీడీ సోషల్ వెల్‌ఫేర్ రమేష్, ఎస్ఎస్ ఏపిసి ఉషారాణి, డిటిడబ్ల్యూ పరిమళ, వివిధ గిరిజన సంఘాల నాయకులు పెంచలయ్య, రామచంద్రయ్య, చెంచయ్య, విద్యార్థులు, గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదితోఫా పథకాలు అమలు

నెల్లూరు అర్బన్, ఆగష్టు 9, ప్రభాతవార్త పేదరికం నుండి బయటపడాలంటే చదువే బ్రహ్మాస్త్రమని భావించే ముఖ్యమంత్రి ఆశయాల మేరకు బాలికా విద్యను ప్రోత్సహిస్తూ, జిల్లాలో వైఎస్సార్ కళ్యాణమస్తూ, వైఎస్సార్ షాదితోఫా పథకాలను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా పథకాలకు సంబంధించి ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమం కలెక్టరేట్‌లోని తిక్కనప్రాంగణం నుండి శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ చక్రవర్తితో కలిసి కలెక్టర్ ఎం.హరినారాయణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 401 జంటలకు సంబంధించి 3కోట్ల 36లక్షల 50వేల రూపాయల ఆర్థిక సాయాన్ని వారి వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్ వరకు వివాహాలు చేసుకున్న వివిధ వర్గాల వారికి ఈ ఆర్థిక సాయం అందజేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చదువుకి అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకోవాలని అందరూ విద్యావంతులు కావాలన్నారు.

నా భూమి- నాదేశం కార్యక్రమం లాంఛనంగా ప్రారంభం



నెల్లూరు అర్బన్, ఆగష్టు 9,ప్రభాతవార్త జన్మనిచ్చిన నేలతల్లిని, స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన నా భూమి- నాదేశం కార్యక్రమ ఎంతో మహోన్నతమైందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఉద్ఘటించారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో నా భూమి-నా దేశం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మతో కలిసి మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. తొలుత స్థానిక జాతిపిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించిన మంత్రి, ప్రజా ప్రతినిధులు, అధికారులు నా భూమి- నా దేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటారు. విద్యార్థులచే పంచ ప్రాణ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నా భూమి- నాదేశ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతావని ఏర్పడిందని, ఆ త్యాగమూర్తులను గ్రామస్థాయి నుంచి స్మరించుకోవడం ప్రధాన ఉద్దేశంగా జిల్లాలో కలెక్టర్ శ్రీహరినారాయణన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామ స్థాయిలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సందేశాలతో శిలాఫలకాలను ఏర్పాటు చేసి స్వాతంత్ర్య సమరయోధులను పేర్లను శిలాఫలకాలలో ముద్రించి గౌరవించడం, మొక్కలు నాటడం, సెల్ఫీలు తీసుకోవడం వంటి కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా చేపట్టినట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. తొలుత విద్యార్థులచే కస్తూర్బా కళాక్షేత్రం నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ చిరంజీవి, జిల్లా అటవీశాఖ అధికారి చంద్రశేఖర్, డీపీఓ సుస్మిత, డీఎంహెచ్ఓ పెంచలయ్య, జిల్లా బీసీ సంక్షేమాధికారి వెంకటయ్య, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు, ఎన్‌సీసీ అధికారి నరేంద్రబాబు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

పిహెచ్‌సి తనిఖీ

బిట్రగుంట, ఆగస్టు 9 ప్రభాతవార్త బోగోలు మండలం కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ ఎన్.పెంచలయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించడాన్ని పరిశీలించి పలు సూచనలు ఇచ్చిన అనంతరం ఎఫ్‌పిసి ప్రోగ్రాం, ఎన్‌డిడి ప్రోగ్రాంను పాతబిట్రగుంటలో పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ సీమాతబాసు వున్నారు.

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చూపితే శానిటేషన్ అధికారులపై చర్యలు తప్పవు

నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 9,ప్రభాతవార్త నెల్లూరు నగరపాలక సంస్థ ప్రణాళికబద్దంగా నిర్వహిస్తున్న పారిశుధ్య నిర్వహణకు ప్రజలంతా బాధ్యతగా సహకరించేలా పర్యవేక్షించాలని వీధుల్లో చెత్త కనిపిస్తే ఆ నిర్లక్ష్యానికి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్, సెక్రటరీలను బాద్యులను చేస్తూ శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ హెచ్చరించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 21వ డివిజన్ మాగుంట లేఅవుట్ ప్రాంతంలోని అన్ని వీధుల్లో జరుగుతున్న చెత్తసేకరణ పనులను కమీషనర్ స్వయంగా బుధవారం ఉదయం 6.30గంటలకు పర్యవేక్షించారు. వీధుల్లో వ్యర్థాలు పేరుకుని కనిపించడం అక్కడి నుంచే వాటిని వాహనాల్లో తరలించడాన్ని గమణించిన కమీషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ మాత్రమే జరిగేలా ఆగ్రహం వ్యక్తం చేశారు. డోర్ టు డోర్ సేకరణ మాత్రమే జరిగేలా పర్యవేక్షించాలని విధుల్లో అలసత్వం వహిస్తే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కార్యదర్శులను కమీషనర్ హెచ్చరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను బహిరంగంగా తగలబెట్టకూడదని ప్రజలకు అవగాహన కల్పించాలని, స్థానిక డివిజన్‌లో మూడో విడతల్లో పారిశుధ్య నిర్వహణ పనులను ప్రతిరోజు చేపట్టాలని ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో భవన నిర్మాణ ఇసుక, కంకర, ఇతర మెటీరియల్‌ను రోడ్లను ఆక్రమించుకుంటూ నిల్వ చేసి ఉన్నారని, అలాంటి వారికి నోటీసులు అందించి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భవన నిర్మాణ శిధిలాలు వేసి ఉన్న ప్రాంతాన్ని శుభ్రం చేసి మొక్కలు పెంపకాన్ని చేపట్టాలన్నారు. వర్షాలకు నీరు చేరి దోమలు వ్యాప్తికి కారణమవుతున్నాయని, ఖాళీ ప్లాట్ల యజమానులను గుర్తించి నోటీసులు అందించాలని, మెరుగునీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణకార్మికులు మస్టర్ పాయింట్లు వద్ద ప్రతి రోజు హాజరయ్యేలా పర్యవేక్షించాలని, అనుమతులు లేకుండా గైర్హాజరు అవుతున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక టీ అంగళ్లు, దుకాణాల నిర్వహకులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ టీ కప్పులు, ఇతర వ్యర్థాలను రోడ్ల మీద, కాలువల్లో వేయరాదని, ప్రతి దుకాణం బయట తడి, పొడి చెత్త సేకరణకు విధిగా డస్ట్ బిన్‌లను తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. డస్ట్ బిన్‌లను ప్రజలకు కనిపించేలా షాపుల ప్రాంగణాల్లో ఉంచి, అవసరమైన వారు తప్పనిసరిగా వినియోగించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. షాపుల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే షాపు నిర్వాహకునికి జరిమాన విధిస్తామని కమీషనర్ హెచ్చరించారు. నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి, శానిటేషన్ సూపర్‌వైజర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

మూడేళ్ల చిన్నారి మరణానికి అధికారులే బాధ్యత వహించాలి

నెల్లూరు,ఆగస్టు9 ప్రభాతవార్త-విద్య: విధి నిర్వహణలో అలసత్యంగా వ్యవహరించి మూడేళ్ల చిన్నారి మృతికి కారణమైన అధికారులపై తక్షణం చర్యలు చేపట్టాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం అందజేయ్యాలని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ డిమాండ్ చేశారు. నగరంలోని స్థానిక అల్లీపురం టిడ్కో ఇళ్లలో విద్యుత్ ఘాతానికి గురై మూడేళ్ల బాలురు మరణించగా బుధవారం ఆయన ఆ భాదిత కుటంబాన్ని పరామర్శించారు. అనంతరం సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు టిడ్కో ఇళ్ల నిర్మాణం జరిగిన ప్రాంతంలో విద్యుత్ మీటర్లకు పైన బోర్డులు ఏర్పాటుచేయక పోవటంతో ఈ ప్రమాదం సంభవించిందన్నారు. నగరాభివృద్ధిలో భాగంగా నగరంలోని అనే శివారు ప్రాంతాల్లో గత 20, 30 సంతవ్సరాలుగా నివాసాలు ఉంటున్న పేదలను బలవంతంగా ఖాళీ చేయించి ఈ ఇల్లు అంటగట్టారన్నారు. నిరుపేదలు ఈ ప్రాంతంలో నివసిస్తున్నా ఇంత వరకు ఏ నాయకులు వచ్చి వారిని పరామర్శించలేదన్నారు. ఈ టిడ్కో ఇళ్లలో కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా పేద ప్రజలను ఇక్కడకు తరలించటం దారుణమన్నారు. ప్రచార ఆర్బాటాలు చేసే నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ వీరిని ఇంతవరకు పరామర్శించక పోవటం విచారకరమన్నారు. ఈ ఇళ్లలో కరెంటు కనెక్షన్ ఓపెన్ సిష్టమ్ అవ్వటం వలన మీటర్లు డోర్స్ ఏర్పాటు చేయట పోవటం అధికారుల నిర్లక్ష్యం కలసి ఓ నిండు జీవితాన్ని బలితీసుకున్నాయని ఆరోపించారు. అలాగే అసంపూర్తిగా పులు అవ్వటం వలన వర్షం పడితే ఇంట్లోనుండి బయటకి వల్లే మార్గం లేకుండా పోయిందన్నారు. బాత్‌రూమ్స్‌లో నీరు మురుగులోకి పోకుండా ఇంట్లోకి రావటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాలుపడితే గోడలు మొత్తం ఎర్ర వచ్చి షాక్ కొడుతన్నాయని నివాసిలుతుతెలుపటం జరిగిందన్నారు. సాయంత్ర వేళ్లలో ఈ ప్రాంతం నుండి మహిళలు, చిన్నారులు బయటకు వెల్లలేని పరిస్థితి ఉందని, పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా అధికారులు పట్టించుకోకపోవటం విచారమన్నారు. ఇక్కడ నివాసం ఉంటున్న వారి వ్యథలు చూస్తుంటే అధికారులు, పాలకుల నిర్లక్ష్యం అడుగడుగునా స్పష్టమౌతుందన్నారు. వెంటనే భాదిత కుటుంబానికి పరిహారం అందించాలని లేకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, ఖలీల్, కేశవ, వర, తదితరులు పాల్గొన్నారు.

కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు అంచనాలు

నెల్లూరు సిటీ, ఆగష్టు 9,ప్రభాతవార్త : సిటీ నియోజకవర్గంలో కపాడిపాలెంలో యుజీడీ లైన్లు, రోడ్లు డ్రైన్లు నూతనంగా నిర్మించేందుకు ఏడు కోట్ల రూపాయలతో అంచనాలు సిద్ధం చేశామని త్వరలోనే టెండర్లు పిలుస్తామని మాజీ మంత్రి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. నెల్లూరు నగరం 51వ డివిజన్ పెద్దబావి సెంటర్, బందీలవారి నందు, బండి వీధి, తదితర ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం 148వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ కాయల సాహిత్య, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

47వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నెల్లూరు సిటీ, ఆగష్టు 9,ప్రభాతవార్త : నెల్లూరు నగర నియోజకవర్గ 47వ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ శంకుస్థాపన చేశారు. కుక్కలగుంట మహాలక్ష్మమ్మ గుడి సచివాలయం వద్ద రూ.40లక్షలతో నిర్మిస్తున్న డ్రెయిన్స్, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక డివిజన్‌కు సంబంధించి ఎక్కడెక్కడ పెండింగ్ పనులు ఉన్నాయో వాటికి సంబంధించి మరో రూ.60 లక్షలకు టెండర్లు పిలిచి త్వరలో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ ఆచారి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానవాళికి అణు ఆయుదాలకంటే అన్నవస్త్రాలే ముఖ్యం

జలదంకి,ఆగస్ట్9,ప్రభాతవార్తః ప్రపంచ మానవాళికి అణు ఆయుదాలకంటే అన్న వస్త్రాలే ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ శాస్త్ర,సాంకేతిక మండలి నెల్లూరుజిల్లా విషయ నిపుణులు ఎ ప్రభాకర్ పేర్కొన్నారు.స్తానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో బుదవారం ఎ.పి రాష్ట్ర సాంకేతిక మండలి ఆద్వర్యంలో నాగసాగి వద్వంసక దినం కార్యక్రమం నిర్వహిం చారు.ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ప్రపంచంలోని మానవులంతా శాంతియుతంగ జీవిస్తు ఒకరి భావాలను ఒకరు గౌరవిస్తూ యుద్ధవాతావరణంలేని సమాజంకోసం పాటుపడాలన్నారు.అందుకు విద్యార్థిదశనుంచే శాత్ర,సాంకేతికరంగ ప్రగతిని శాంతికోసం వాడుకోవాలి అనే బలమైన ఆకాంక్షకలిగివుండాలని పిలుపునిచ్చారు.అనంతరం ఆ్రమంలో ర్యాలినిర్వహించారు.ప్రపంచశాంతి,భావిభారత పౌరుల అకాంక్ష అంశంపై వ్యాసరచన,వక్తృత్వం ,చిత్రలేఖనం,క్విజ్ వంటి పోటీలను నిర్వహించారు.ఉత్తమప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులు,ప్రశంశాపత్రాలు అందజేశారు.ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్చకుడిపై దాడి హేయమైన చర్య

వింజమూరు,ఆగస్ట్9ప్రభాతవార్త: భీమవరంలోని శ్రీసోమేశ్వరస్వామి ఆలయంలో అర్చకునిగా పనిచేస్తున్న నాగేంద్రప్రవన్ మీద యుగంధర్ అనే వ్యక్తి దాడిచేయడం హేయనీయమైన చర్య అని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమైక్య యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పసుపులేటి శివశంకర్ శర్మ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం వెనుక ఉండే భక్తుల సౌకర్యం కోసం ఒక పక్కకి జరగండి అన్నందుకు యుగంధర్ ఇంత దారుణంగా దాడి చేస్తాడా అని ప్రశ్నించాడు. యగ్నోపవీతాన్ని తెంచడం ఏమిటన్నారు. ఇటువంటి అపచార పని చేసి కూడా అర్చకుడిపై నిందలు వేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తే ఎంతనేరమో దేవాదాయశాఖ పరిధిలోని అర్చకుల విధులకు ఆటంకం కలిగించడం కూడా అంతే నేరమని శంకర్ పేర్కొన్నారు. కావున దాడిచేసిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని , అర్చకునికి క్షమాపణ చెప్పాలని పసుపులేటి డిమాండ్ చేశారు.

అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకున్న సెబ్ అధికారులు

సంగం ఆగష్టు 9 ప్రభాతవార్త సంగం మండలంలో మక్తాపురం వద్ద నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ని పట్టుకున్నట్లు సెబ్ సిఐ .సూర్యనారాయణ తెలిపారు. అనసూయానగర్‌కి చెందిన అన్నం వెంకటేశ్వర్లు అనే ట్రాక్టర్ డ్రైవర్‌ని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు.ట్రాక్టర్‌ని సంగం పోలీస్‌స్టేషన్‌కి తరలించినట్లు తెలిపారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.మక్తాపురం రీచ్ నుండి అక్రమంగా ఇసుక తరలించకుండా ట్రెం చెస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సిఐ సూర్యనారాయణ మాట్లాడుతు అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎస్సి మోర్చ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పెంచల ప్రసాద్

కలువాయి ఆగష్టు 9 ప్రభాతవార్త: బిజెపి ఎస్సి మోర్చ వెంకటగిరి నియోజకవర్గం ఇన్‌చార్జిగా పగడి పెంచల ప్రసాద్ ఎంపికైనట్లు బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.బిజెపి రాష్ట్ర అద్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరీ పార్టీలో అహర్నిశలు కృషి చేస్తుసేవలు అందిస్తున్న అందరిని గుర్తించి ఉన్నతమైన పదవులకు ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తునట్లు పెంచలప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గ ఇన్ చార్జి ఎస్ఎస్ ఆర్ నాయుడు పార్టీ పెద్దలకు అబినందనలు తెలిపారు.బిజెపి పార్టీకి తన వంతు ఎల్లవేళలా సహకారం అందించి పార్టీ అభివృద్దికి కృషి చేస్తామని పగిడి పెంచల ప్రసాద్ తెలిపారు.

డికెలో ఘనంగా నాభూమి-నాదేశం కార్యక్రమం

నెల్లూరు,ఆగస్టు9 ప్రభాతవార్త-విద్య: నగరంలోని స్థానిక డెకె ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం మెరామాటి- మెరా దేశ్(నాభూ మి-నాదేశం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జాతీయజెండా ఆవిష్కరణ, మెక్కలు నాటడం, వసుధా వందన్, పంచ్‌ప్రాణ్ ప్రతిజ్ఞ, వీర సైనికులకు వందనం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి డెకే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్‌బోర్డుప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఆదూరు శ్రీనివాసులు అద్యక్షత వహించి మాట్లాడారు. విద్యార్థి దశనుండే దేశభక్తి అలవరుచుకోవాలన్నారు. పుట్టిన మట్టికి, పెరిగిన దేశానికి చెడ్డ పేరు తీసుకురాకుండా జీవించాలన్నారు. సాటి వారి పట్ల సోదరభావం కలిగి ఉండాలన్నారు. అనంతరం ఎన్ సిసి విభాగం కమాండిగ్ అధికారి సునీల్‌కుమార్, గతంలో సైన్యంలో సేవలు అందించిన టి.భాస్కర్ ఎన్‌సిసి హవాల్దార్ మనికందన్ ని శాలువాలుకప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు కరుణ కుమారి, ప్రసన్న, భారతి, లెక్చరర్స్ రవీంద్రనాద్, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తా చాటిన తోటపల్లిగూడూరు ఉన్నత పాఠశాల ప్రత్యేక అవసరాల విద్యార్థులు

తోటపల్లిగూడూరు, ఆగష్టు 9,ప్రభాతవార్త : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రత్యేక అవసరాల విద్యార్థులు క్రీడల్లో తమ ప్రతిభను చాటి పాఠశాలకు గుర్తింపు తెచ్చారు. నెల్లూరు ఏసీ స్టేడియంలో సమగ్ర శిక్ష సహిత కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవసరాల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రత్యేక అవసరాల పిల్లలు తాము ఏ విషయంలోనూ తీసిపోని విధంగా ఆటల పోటీలలో తమ ప్రతిభను కనపరిచారు. వీరిని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ రియాజ్ అహ్మద్ సహచర ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు. తొమ్మిదో తరగతి చదువుతున్న కే.ప్రసాద్‌లాంగ్ జంప్‌లో ప్రధమ స్థానం 100 మీటర్ల పరుగు పందెంలో రెండో స్థానం షాట్ ఫుట్‌లో రెండో స్థానం సాధించారు. ఇదే తరగతికి చెందిన టి.లోకేష్ 100 మీటర్ల పరుగు పందెంలో ప్రధమ స్థానం, లాంగ్‌జంప్‌లో రెండో స్థానం, షాఫ్‌పుట్‌లో మూడో స్థానం సాధించారు. 10వ తరగతికి చెందిన టి.మాధవి 100 మీటర్ల పరుగు పందెంలో ప్రధమ స్థానం, బోసి గేమ్‌లో విన్నర్‌గా నిలిచారు. ఆరో తరగతి చదువుతున్న మోహన్ శివరాం 100 మీటర్ల పరుగు పందెంలో ప్రధమ స్థానం సాధించారు. అదే తరగతిలోని వైజ్ఞానేశ్వరి బోసి గేమ్‌లో విన్నర్‌గా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఉధ్యాయులు ఐఈఆర్టీ రామచంద్రయ్య, షేక్ షహనాజ్ లావణ్య పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరులో మేరా మట్టి మేర దేశ్ కార్యక్రమాలు

తోటవల్లిగూడూరు, ఆగష్ట9,ప్రభాతవార్త : మండలంలో 75 సంవత్సరాలు స్వాతంత్రోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం మండలంలో నిర్ధేశించిన గ్రామాలలో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్థూపావిష్కరణ, నేల తల్లికి వందనం, వీరులకు వందనం, ప్రతిజ్ఞ, ర్యాలీలు నిర్వహించారు. మండల కేంద్రం ఇసకపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, ఎంపీడీఓ హేమలత, ఈవోపీఆర్డీ నారాయణరెడ్డి, సహచర ఉద్యోగులు పంచప్రాన్ ప్రతిజ్ఞ నిర్వహించారు. సౌత్ ఆములూరు సచివాలయంలో స్థూపావిష్కరణ వీరులకు వందనం నిర్వహించారు. విద్యార్థుల ర్యాలీ స్థానికులను అలరించింది. ప్రధానో పాధ్యాయులు షేక్ అహ్మద్ భాషా, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తాం

కోవూరు, ఆగస్టు9 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి వైసీపీలో చేరుతున్న ప్రతీ ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలో ని గుమ్మళ్లదిబ్బ గిరిజన కాలనీలో వైసీపీ పార్టీ పట్ల మక్కువతో వైసీపీ నేతలు వెంకటరమణారెడ్డి, విజయ కుమార్ చొరవతో 100 మందికి పైగా ప్రసన్నకుమార్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరంతా నా కుటుంబసభ్యులని, మీకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు. పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలు అమలుచేస్తూ ముం దుకు సాగుతున్నారనానన్నరు. అటువంటి వ్యక్తి ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండాలని తీర్మానిం చారన్నారు. రాష్ట్ర వ్యవసాయ సలహామండలి సభ్యులు నిరంజనబాబురెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చేలా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కృషిచేశారన్నారు. అటువంటి వ్యక్తి మరళా అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే గుమ్మళ్లదిబ్బలో రెండు ఎంపీటీసీ, వార్డు మెంబర్లు ఉన్నాయని రానున్న ఎన్నికల్లో ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేకి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ పార్వతి, జడ్పీటీసీ శ్రీలక్ష్మి, గ్రామసర్పంచి విజయలక్ష్మి, తదితరులు న్నారు. అనంతరం ఎమ్మెల్యేను పూలమొక్కలతో ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణరెడ్డి మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత ,, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి,, వైసీపీ నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జుబేర్‌బాషా, వెంకట రమ ణారెడ్డి,,వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, మోషా, శివకు మార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీధర్, రాజగోపాల్, శివకుమార్‌రెడ్డి, వంశీ, నాగరాజు, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

పోలేరమ్మకు పొంగళ్లు

ఇందుకూరుపేట, ఆగష్ట 9,ప్రభాతవార్త మండలంలోని కొత్తూరు గ్రామం పిచ్చిరెడ్డి దొంకలో ప్రజలు పోలేరమ్మకు పొంగళ్లు సమర్పించారు. ఈ కార్యక్రమంకు మండల ఉపాధ్యక్షురాలు కైలాసం లావణ్య శ్రీనివాసులురెడ్డి దంపతులు ఉభయ కర్తలుగా వ్యవహరించారు. మండల కన్వీనర్ మావులూరి శ్రీనివాసులురెడ్డి, మాజీ జడ్పీటీసీ కైలాసం ఆదిశేషారెడ్డి, సీనియర్ నాయకులు కొమరిక ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు లేబూరు వెంకటరెడ్డి, ఈదూరు విజయ్‌భాస్కర్, పూనమల్లి రామచంద్రయ్య, కొత్తూరు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్‌కోతలతో అల్లాడుతున్న ప్రజలు

చేజర్ల,ఆగస్ట్9ప్రభాతవార్త: మండలంలో గత రెండురోజులుగా విద్యుత్‌కోతలు తీవ్రంగా ఉండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. సాయంత్రం 7గంటల సమయంలో కోత విధిస్తే అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర ఆటంకంగా ఉంది. చిన్న పిల్లలతో వేగలేక పలువురు ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం రాత్రి 7నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరా లేదు. సరఫరా ఎందుకు పోయింది తిరిగి ఎన్ని గంటలకు సరఫరా ఇస్తారనే విషయమై కనుక్కునేందుకు సబ్‌స్టేషన్‌కు ఫోన్ చేస్తే వారి నుంచి సరైన సమాధానం రావడం లేదు. ఎన్ని గంటలకు ఇస్తారంటే మాకే తెలియదు మీకేం చెప్పమంటారంటూ ఒకరిద్దరికి సమాధానం చెప్పి అనంతరం ఫోన్ కాల్ తీయడం ఆపేశారు. అలాగే బుధవారం కూడా సాయంత్రం 7నుండి 8గంటల వరకు విద్యుత్‌కోత విధించారు. విద్యుత్ సమస్య ఎందుకు వచ్చిందన్న విషయం తెలియజేసే అధికారి కానీ , సిబ్బంది కానీ లేరు. ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. విద్యుత్ సిబ్బంది సమ్మెలోకి వెళితే ఇక పరిస్థితి ఏమిటంటూ పలువురు నిరాశచెందుతున్నారు. నిత్యజీవితంలో విద్యుత్ ఒక భాగమైపోయింది. సెల్‌ఫోన్ చార్జింగ్‌నుంచి రైస్‌కుక్కర్లు, మిక్సీలు, ఫ్యాన్‌లు, ఎసిలాంటి పలు రకాల పనులకు విద్యుత్ అవసరం ఉంది. అనధికారికంగా కోత విధించడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఉన్నతాధికారులు స్పందించి వేళాపాళా లేని విద్యుత్‌కోతను ఆపివేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

11 నుండి పాలీసెట్-2023 వెబ్ ఎంపికలు

కావలి రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త రాష్ట్ర ఎస్ఇటిఇబి సెక్రటరీ ఆదేశాల మేరకు పాలీసెట్-2023 వెబ్ ఎంపికలు ఈ నెల 11వ తేది ప్రారంభమవుతాయని కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియ తెలిపారు. 10వ తేది సంబంధిత నోటిఫికేషన్ విడుదలవుతుందని తెలిపారు. పాలీసెట్ 2023 వెబ్ ఆప్షన్ కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు ఈ నెల 11వ తేది కావలి రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు వచ్చి ఆప్షన్ ప్రక్రియను సమర్థవంతమైన సిబ్బంది సహకారంతో ఈ ప్రక్రియను చేసుకోవచ్చునని తెలిపారు. ఏవైనా సందేహాలు వున్నట్లయితే 9949022772, 9440707944 సెల్‌నెంబర్లకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు.

స్వాతంత్ర సమరయోధుల కుటుంబసభ్యులను గౌరవంగా సత్కరించాలి

ముత్తుకూరు,ఆగస్టు9,ప్రభాతవార్త: జన్మనిచ్చిన నేలతల్లిని,స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన నా భూమి నాదేశం కార్యక్రమం ఎంతో మహత్తరమైందని ఎంపిడిఓ ప్రత్యూష అన్నారు .బుధవారం నాభూమి నాదేశం కార్యక్రమాన్ని ముత్తుకూరు జడ్పి హైస్కూల్ నుండి పంచాయతీ ఆఫీస్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి,శిలాపలకాన్ని ప్రజాప్రతినిధులచే ఆవిష్కరించి మొక్కలు నాటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పిలుపుమేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నాభూమి నాదేశం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు,ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా 75సంవత్సరాల స్వాతంత్ర భారతావని ఏర్పాడిందని ఆ త్యాగ మూర్తులను స్మరించుకోవడం ప్రధమ ఉద్దేశమన్నారు.గ్రామస్థాయిలో ప్రధానమంత్రి,ముఖ్యమంత్రి సందేశాలతో శిలాపలకాలు ఏర్పాటు చేసి స్వాతంత్ర సమరయోధుల పేర్లను శిలాపలకాల్లో ముద్రించి గౌరవించడం,సెల్ఫీలు తీసుకోవడం వంటి కార్యక్రమాలు జరుగుతు న్నాయన్నారు.రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులను సత్కరించారు. ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పిటిసి బండెల వెంకట రమణయ్య,సర్పంచ్ లక్ష్మీ,ఉప సర్పంచ్ కె.అనితారెడ్డి,ఎంఈవో మధుసూధన్,ఉపాధ్యాయులు,సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మండల విశ్వబ్రాహ్మణ సంఘ సమావేశం

వింజమూరు,ఆగస్ట్9ప్రభాతవార్త: వింజమూరులోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం మండల విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు కె.వెంకటశేషయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేత ఉత్పత్తుల వారికి హ్యాండ్ క్రాప్ట్ ఐడి కార్డ్ ఉపయోగపడేలా అందజేస్తుందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆ కార్డు పొందేందుకు ఎలాంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి విశ్వబ్రాహ్మణుడు దరఖాస్తును పూర్తిచేసి సంఘ కార్యాలయానికి పంపితే కార్డు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా పతకమూడి శ్రీనివాసులాచారి, గౌరవాధ్యక్షులుగా శానంపూడి సుధాకరాచారి, ప్రధాన కార్యదర్శిగా గుంపర్లపాటి రమేష్‌ఆచారి, కోశాధికారిగా శానంపూడి వీరాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీమంతులరఘునాధాచారి, వేములూరు రఘురామయ్య ఆచారి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వేళ్ళపాక ప్రసాదాచారి, మహిళా కమిటీ అధ్యక్షురాలి మునగంటి రాజేశ్వరిని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు చేకూరి రామస్వామి, గౌరవాధ్యక్షుడు పోలేటి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి గోకవరం శ్రీను, సభ్యులు పాల్గొన్నారు.

నాభూమి- నాదేశం ప్రారంభ ర్యాలీ

వింజమూరు,ఆగస్ట్ 9ప్రభాతవార్త: నాభూమి-నాదేశం కార్యక్రమం సందర్భంగా ఎంపిడిఒ రాజేష్‌బాబు ఆధ్వర్యంలో స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుండి సచివాలయం5వరకు కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. సచివాలయం వద్ద మాతృదేశ మట్టికి కృతజ్ఞతలు తెలిపేందుకు శిలాపలకాన్ని ఆవిష్కరించారు. మట్టిని కలశంలో ఉంచి వంద నం చేశారు. సిబ్బందితో కలసి పంచప్రాణ ప్రతిజ్ఞ చేయించి సెల్ఫీకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావ్, సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు పాల్గొన్నారు.

సమ్మె నగారా మోగించిన విద్యుత్ సిబ్బంది



ఆత్మకూరు,ఆగస్ట్9ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ఏళ్ళుగా పరిష్కారం కాని తమ సమస్యల పరిష్కారానికి బుధవారం అర్ధరాత్రి నుండి సమ్మెకు వెళ్ళేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యుత్ సంఘాల పిలుపు మేరకు ఆత్మకూరు డివిజన్‌లోని 9మండలాల సబ్‌డివిజన్ పరిధిలోని విద్యుత్ కార్మికులు సమ్మెకు వెళుతున్నట్లు వెల్లడించారు. వివిధ సంఘాల పిలుపు మేరకు ఆత్మకూరు డివిజన్‌లోన 9మండలాల పరిధిలో ఉన్న 120సబ్‌స్టేషన్లకు సంబంధించి 220మంది సిబ్బంది తాము సమ్మెలోకి వెళుతున్నామని తమ ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తూ ప్రభుత్వం ఇచ్చిన సిమ్‌కార్డులను బుధవారం ఆత్మకూరు విద్యుత్ కార్యాలయం వద్ద అధ

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సిడిపివో

బిట్రగుంట, ఆగస్టు 9 ప్రభాతవార్త బోగోలు మండలం కోవూరుపల్లి అంబేద్కర్‌నగర్ గిరిజన కాలనీలలోని అంగన్‌వాడీ కేంద్రంలో కావలి ఐసిడిఎస్ సిడిపివో సౌజన్య ఆకస్మిక తనిఖీలు చేశారు. కేంద్ర నిర్వహణ, పనితీరు, రికార్డుల పరిశీలన వంటివి ఆమె చేపట్టారు. ఆమె వెంట సూపర్‌వైజర్ కోటేశ్వరి పాల్గొన్నారు.

రామాపురంలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం

బిట్రగుంట, ఆగస్టు 9 ప్రభాతవార్త బోగోలు మేజర్ పంచాయతీలోని కప్పరాళ్ళతిప్ప రామాపురంలో బుధవారం అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరుకుల వీరుడు ఏకలవ్య విగ్రహ వ్యవస్థాపక అధ్యక్షులు బచ్చు చంద్రబాబు ఆధ్వర్యంలో ఏకలవ్య విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెత్తందార్లకు ప్రాణాలు ఎదురొడ్డి పోరాడిన గిరిజన వీరుడు ఆదర్శప్రాయుడని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా ఎరుకుల పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కావాటి శ్రీనివాసులు, ఆమ్ ఆద్మీ జిల్లా కార్యదర్శి గణపతి, బిజెపి జిల్లా గిరిజన మోర్చ కార్యదర్శి ఆవుల ప్రవీణ్‌కుమార్, అల్లిమడుగు ఎంపిటిసి మల్లి మోహన్‌రావు, బోగోలు సచివాలయాల కన్వీనర్ దాసరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బోగోలులో మన మట్టి..మన దేశం కార్యక్రమం

బిట్రగుంట, ఆగస్టు 9 ప్రభాతవార్త బోగోలు మండలంలో బుధవారం మన మట్టి...మన దేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో ఎ.వి.సుబ్బారావు తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చారిత్రక కట్టడాలు, స్వాతంత్ర సమర యోధుల్ని, స్వాతంత్ర్యానికి పాటుపడిన నేతలను గౌరవించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం అన్ని పంచాయతీలలో ఈ నెల 15వ తేది వరకు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

11న తాటిచెట్లపాళెంలో ఉచిత మెగా వైద్యశిబిరం

బిట్రగుంట, ఆగస్టు 9 ప్రభాతవార్త బోగోలు మండలం తాటిచెట్లపాళెం గ్రామంలో ఈ నెల 11వ తేదిన నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కాంద్ర యువనేస్తం వ్యవస్థాపక అధ్యక్షులు కాంద్ర సతీష్‌నాయుడు తెలిపారు. ఈ శిబిరంలో గుండె, డయాలజిస్ట్, న్యూరాలజిస్ట్‌తో పాటు పలు వ్యాధులకు సంబంధించిన నిపుణులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని ఈ సదవకాశాన్ని తీర ప్రాంతాల్లోని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గిరిజన హక్కుల్ని కాలరాసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

కావలి రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త రాజ్యాంగపరంగా రావాల్సిన గిరిజన హక్కులను, రిజర్వేషన్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాసే కుట్రలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ఎరుకుల గిరిజనుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలి కల్లయ్య తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కావలి వెంగళరావునగర్‌లోని ఆంధ్రప్రదేశ్ ఎరుకుల(గిరిజన) సంఘం కార్యాలయంలో బుధవారం జిల్లా అధ్యక్షులు బోగిరి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మొగిలి కల్లయ్య, జిల్లా అధ్యక్షులు బోగిరి ప్రభాకర్, అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు జ్యోతిబాబురావు, దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు శెట్టిపల్లి మల్లి, ప్రధాన కార్యదర్శి మొగిలి విజయ్‌కుమార్‌లు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల రక్షణ కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించే విధంగా వుందన్నారు. గిరిజనులు ఏకమై ఓటు హక్కును కాపాడుకుంటేనే రాజ్యాంగపరంగా రావాల్సిన హక్కులను పరిరక్షించుకోగలమని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికీ గిరిజనులలో సామాజిక, ఆర్థిక పరిస్థితులలో ఎటువంటి మార్పురాలేదన్నారు. రాష్ట్రంలో 35 గిరిజన తెగలు వున్నటికీ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరిజనులకు సంబంధించి 12 సంక్షేమ పథకాలు రద్దు చేసి గిరిజనుల కడుపు కొట్టిన ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని దుయ్యబట్టారు. దేశంలోని పుట్టిన ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించాలన్న గొప్ప సంకల్పంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. ఆ మహనీయుడు ఆశయాలకు అనుగుణంగా ప్రతి గిరిజనుడు నడుచుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బంగారం లాంటి ఆంధ్రప్రదేశ్‌ని నేరాంధ్రప్రదేశ్‌గా, హత్యాంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. ప్రజాస్వామ్య విలువలకు తలవంపులు తెస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీసే సమయం వచ్చిందన్నారు. గిరిజనులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న అటవీ హక్కు చట్టం ఎక్కడ అని ప్రశ్నించారు. ఉపాధి హామీ చట్టం, భూమి కొనుగోలు పథకం, నేషనల్ షెడ్యూల్ ట్రైబుల్ ఫుడ్ కార్పొరేషన్ ఎక్కడ అని ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో గిరిజనుల సమస్యలు చెప్పుకునేందుకు ఈ జిల్లాలో ఎక్కడైనా సరే ఎమ్మెల్యే సీటు గిరిజనులకు కేటాయించాలని ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం ముఖ్యఅతిథులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మొగిలి తిరుపతి, యం.సుబ్రమణ్యం, కామంచి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

రమణయ్య మృతదేహానికి నివాళులర్పించిన మాలేపాటి

కావలి రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ పూలదొరువు గ్రామానికి చెందిన ఆళహరి రమణయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి అండగా వుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షులు వాయిల శ్రీనివాసులు, నాయకులు పోలంకి శ్రీను, శేషయ్య, వాయిల బాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల ధర్నాను విజయవంతం చేయాలి

కోవూరు, ఆగస్టు9 ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ వద్ద ఈ నెల 10వ తేది జరిగే సర్పంచ్‌ల ధర్నా కార్యక్రమాన్ని మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు రఘురామయ్య అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు డి. పురందేశ్వరి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు జి. భరత్‌కుమార్ అధ్యక్షతన ఈ ధర్నా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పంచాయతీలకు 14, 15వ ఆర్థిక సంఘం నిధులు 8620 కోట్లు దారి మళ్లించుకుని దుర్వినియోగం చేయడాన్ని పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కొందరు సర్పంచ్‌లు ఈ పదవిలో ఎందుకు ఉన్నామా అని అధికార పార్టీ వారే బాధ పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నగేష్, జనార్థన్, రమణారెడ్డి, రత్నారెడ్డి, తదితరులు ఉన్నారు.

ఘనంగా దేవర్షి నారద జయంతి వేడుకలు

కోవూరు, ఆగస్టు9 ప్రభాతవార్త : కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం దేవర్షి నారద మహర్షి జయంతిని పురస్కరించుకుని సాహితీ సుధా ఫౌండేషన్ కోవూరు ఆధ్వర్యంలో పాత్రికేయ మిత్రులకు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నిరంతరం సమాజాన్ని మేలుకొలుపుతూ సమాజంలో మంచి జరగాలని కోరుకునే పాత్రికేయులను ఈ జయంతి సందర్భంగా సన్మానించడం ఆనందదాయకమన్నారు. నారద మహర్షి తాము ఏది చేసినా లోక కళ్యాణం కోసం చేశారన్నారు. దుష్టులను సమాజానికి దూరంగా ఉంచుతూ మంచి పాలకులను ప్రోత్సహించేవారని, ముల్లోకాల్లో ఆయన పాత్రికేయుని పాత్ర పోషించారన్నారు. ఈ విధంగా మహర్షి చేసిన మంచి కార్యక్రమాలు ఎన్నో లోకం కోసం ఉపయోగపడ్డాయన్నారు. మండల విద్యాశాఖ అధికారులు రహీమ్, వై. చెంచులక్ష్మమ్మ, పాఠశాల ప్రాధానోపాధ్యాయులు నరసింహమూర్తి, పుట్టా శేషులు ప్రసంగించారు. విశ్రాంత ఉపాధ్యాయులు పి. జనార్థన్‌రెడ్డి, వరప్రసాద్, ఉపాధ్యాయులు పూడి ప్రసాద్, రమణయ్య, తదితరులు ఉన్నారు.

పాటూరు వార్డుకు ఒక నామినేషన్

కోవూరు, ఆగస్టు9 ప్రభాతవార్త : కోవూరు మండలం పాటూరు పంచాయతీకి సంబంధించి ఎన్నికలు నిర్వహిస్తున్న రెండవ వార్డుకు తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు రామిశెట్టి రాజేశ్వరి బుధవారం నామినేషన్ దాఖలాలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మండల గణాంకాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేది సాయంత్రం ఐదు వరకు నామినేషన్ దాఖలాలు చేసేందుకు గడువు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు ఉన్నారు.

మణిపూర్ ఘటనకు నిరసన ర్యాలీ

ఉదయగిరి ఆగష్టు 9 ప్రభాతవార్త మండలకేంద్రమైన ఉదయగిరిలో మణిపూర్ ఘటనకు నిరసన శాంతి ర్యాలీని క్రైస్తవ సంఘాలు ,ముస్లీం సంఘాలు కలిసి కట్టుగా నిర్వహించాయి.ఈకార్యక్రమానికి చుట్టుపక్కల మండలాల నుండి భారీగా మహిళలు క్రైస్తవులు పాల్గొన్నారు.ఉదయగిరిలోని పెద్ద చర్చి నుండి ప్రభుత్వ వైద్యశాల వరకు,అక్కడ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా కదిలి వెళ్లారు. మణిపూర్‌లో జరుగుతున్న క్రైస్తవుల మీద,ముస్లీంల మీద దాడులు వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో కలివెల ఎలిషా మాట్లాడుతు సుప్రీం కోర్టు జోక్యం చేసుకునే వారక కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు.ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని మహిళల మాన ప్రాణాలు పోయాయని సుమారు 250 గ్రామాలు కనుమరుగైపోయాయని ఆవేదన వ్యక్త పరచారు.వెంటనే కేంద్ర ప్రభుత్వం అక్కడ పరిస్థితులను చక్కదిద్దాలని ప్రజల మాన,ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు కాకు వెంకయ్య,టిడిపి నాయకులు రియాజ్,బకేరీజాషువా,బెజవాడ బాలగురయ్య, దాతపూడి రాజశేకర్, పాల్గొన్నారు.ఈకార్యక్రమానికి ఉదయగిరి సిఐ వి.గిరిబాబు,ఎస్ఐ ఇంద్రసీనారెడ్డి తన సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.

ఓటర్ల ఎంపికపై ఆర్ఓ సమావేశం

ఉదయగిరి ఆగష్టు 9 ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని తహసిల్దారు కార్యాలయంలో ఉదయగిరి ఆర్ఓ సువర్ణమ్మ నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసిల్దారులతో సమావేశం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆమె మాట్లాడుతు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో కొత్త ఓటర్లను ఎంపిక చేయడం, డెత్ ఓట్లు తీసివేయడం పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ఉదయగిరిలో ఎన్నికల ఓటర్ల జాబితా మందకుడిగా ఉందని అసహనం వ్యక్తం చేశారు.తహసిల్దారు జగదీష్‌కి సూచనలు ఇస్తు విఆర్ఒలు,బిఎల్ఒలు, పనితీరు మెరుగు పరుచుకోని మెరుగైన పర్సెంటేజి సాధించాలని కోరార.ఈకార్యక్రమానికి హాజరైన రాజకీయ పార్టీనాయకులు ఓటర్ల జాబితా అవకతవకలుగా జరుగుతుందని పిర్యాదు చేశారు.ఎలాంటి అవకతకవకలు లేకుండా ఖచ్చితమైన నియమావళితో ఓటర్లజాబితా తయారౌతుందని వారికి ఆమె హామి ఇచ్చారు.ఈకార్యక్రమంలో మండల తహసిల్దార్లు ,విఆర్ఒలు, బిఎల్ఒలు, రాజకీయ పార్టీనాయకులు,పాల్గొన్నారు.

హెల్మట్ ధరించండి,ప్రాణాలు కాపాడుకోండి

బుచ్చి ఆగష్టు 9 ప్రభాతవార్త రోజు జరుగు తున్న ప్రమాదాలు చూసి ద్విచక్రవాహ నదా రులకు ఎస్ఐ వీరప్రతాప్ హెల్మెట్ పెట్టు కోవాలని ప్రాణాలు కాపాడుకోవాలని సూ చించారు.బుధవారం టోల్‌గేట్ వద్ద ద్విచక్రదారాలను ఆపి హెల్మట్ ధరించాలని తద్వారా ప్రమాదాల బారి నుండి తప్పించుకోవాలని ఆయన కోరారు.జీవితం చాలా చిన్నది ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. కొంతమంది యువత మితిమీరిన వేగంతో వెళ్ళి ప్రమాదాలు పాలౌతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్రవాహనాలపైన వెళ్లేవారు అప్రమత్తంగా ప్రయాణాలు చేయాలని అన్నారు.

మాతృ, శిశు మరణాలు నివారించాలి

కావలి, ఆగస్టు 9 ప్రభాతవార్త క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మాతృ, శిశు మరణాలు నివారించవచ్చునని వెంగరావునగర్ పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రమ్య తెలిపారు. బుధవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం కింద వెంగళరావునగర్ పిహెచ్‌సి, డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమ్య మాట్లాడారు. రక్తహీనతను అధిగమించాలంటే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. డాక్టర్ల సలహాలు పాటిస్తూ ఆరోగ్యవంతమైన బిడ్డకు గర్భవతులు జన్మనివ్వాలని కోరారు. అనంతరం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో ఐరన్ పోలిక్, కాల్షియం, విటమిన్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రసాద్, ఎఎన్‌యంలు, ఆశా వర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన కాకాణి

పొదలకూరు ఆగష్టు 9 ప్రభాతవార్త పట్టణంలోని వాటర్ ప్లాంట్ నిర్వహించు కుంటు జీవనోపాధి పొందుతున్న ఓ మ ధ్యతరగతి కుటుంబానికి చెందిన ఆకులూరు కామేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలై దీర్ఘ కాలం వైద్య చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పట్టణంలోని రామమందిరం వీధిలో నివ శిస్తున్న కామేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆ యనను పరామర్శించి కుటుంబసభ్యులను ఓదార్చారు. వైద్యానికి ఖర్చుచేసిన నగదు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఆసందర్భంలోని ఎస్ఐ ఖరిముల్లాను పిలిచి కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు.కేసుకు సంబం ధించి తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అనుకోని ఇటువంటి రోడ్డు ప్రమాదాల ఘటనలు ఇలాంటి మద్య తరగతి కుటుంబీకులను ఆర్థికంగా ఆర్యోగ పరంగా దెబ్బతీస్తుంటాయని ఈఘటన ఎంతో భాదాకరమని మనో ధైర్యంతో ముందుకు సాగాలని కుటుంబసభ్యులకు సూచించారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపిపి కోనం బ్రహ్మయ్య, ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి,ఆర్యవైశ్యనాయకులు ఆదూరు సుబ్బులు,ఆకులూరు హేమంత్,ఆకులూరు మధు, ఆకులూరు నారాయణ, సోమా భాస్కర్, శివశంకర్, రామకృష్ణా,స్వర్ణశేఖర్, పట్టణంలోని సీనియర్ వైసిపినాయకులు తుమ్మల ప్రసాద్,తుమ్మల కిషోర్,కొంగి లక్ష్మయ్య, ఇతర ఆర్యవైశ్యనాయకులు,తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్‌కి సుబ్రమణ్యం ఎంపిక

సైదాపురం ఆగష్టు 9 ప్రభాతవార్త ఈనెల 11 నుండి 14 వరకు జరిగే దక్షణ భారత న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్‌కి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు మండల పరిధిలోని వేమలచేడు గ్రామానికి చెందిన న్యాయవాది ఎన్ సుబ్రమణ్యం గూడూరు బార్ అసోసియేషన్ నుండి నెల్లూరు జిల్లా తరపున ఎంపికైయ్యారు.రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడంతో బెంగుళూరులో జరిగే క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించాలని న్యాయవాదులు కుటుంబసభ్యులు అబినందనలు తెలిపారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

సైదాపురం ఆగష్టు 9 ప్రభాతవార్త ప్రభుత్వం రైతులకొరకు ప్రవేశపెడుతున్న పథకాలను వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖాధికారి కె.సుధాకర్‌రాజు తెలిపారు.మండలకేంద్రమైన సైదాపురంలో మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి ఆధ్వర్యంలో వ్యవసాయసహాయ, ఉద్యాన సహాయకులకు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఈ పంట నమోదు కౌలురైతుల కార్డులు, పిఎంకిసాన్ మీద రివ్యూ నిర్వహించి అవగాహన కల్పించారు.

తన చరిత్రను తానే తుడిచేసుకున్న విప్లవ వాగ్గేయకారుడు గద్దర్

కావలి, ఆగస్టు 9 ప్రభాతవార్త గద్దర్ ఒక విలక్షణ విప్లవ వాగ్గేయకారుడు, అతని కంఠంలోంచి ఏ మాట వచ్చినా అది విప్లవాగ్నినిని విరజిమ్ముతుందని విప్లవ రచయితల సంఘం మాజీ కార్యదర్శి వి.చెంచయ్య నేడొక ప్రకటనలో తెలిపారు. 1972లో జననాట్యమండలి పుట్టినప్పటి నుండి నాలుగు దశాబ్దాల పాటు విప్లవ గానానికి తానొకనమూనా అయ్యాడని తెలిపారు. ప్రగతిశీల గాయకులే కాదు ఎవరైనా సరే గద్దర్ బాణిని, వేషాన్ని, నాట్యాన్ని అనుకరించనివారు లేరంటే అతిశయోక్తి కాదని తెలిపారు. విప్లవోద్యమ నేపధ్యంలో లోపల, బయట వందల సంఖ్యలో గాయకులను సృష్టించిన చరిత్ర గద్దర్‌దేనని తెలిపారు. ప్రాణాలను సైతం లెక్కచేయని నిబద్ధతకు మారుమారు గద్దర్ అని తెలిపారు. శ్రీకాకుళ పోరాటం నుండి మావోయిస్టు ఉద్యమం దాకా విప్లవోద్యమం సృష్టించిన చరిత్ర ఒక ఎత్తు అని తెలిపారు.ఈ కాలంలో సాంస్కృతిక రంగంలో గద్దర్ సృష్టించిన చరిత్ర ఇంకో ఎత్తు అని తెలిపారు. అయితే గత పదేళ్లుగా తన గతాన్ని వదులుకొని, బూర్జువా పార్టీల చుట్టు అసెంబ్లీ టికెట్ కోసం తిరగడం తనను తానే క్షమించుకోలేనంతటి నేరమని తెలిపారు. ఎంత ఎత్తుకు ఎదిగాడో అంత లోతుకు పడిపోయాడని తెలిపారు. తన చరిత్రను తానే తుడిచేసుకున్న విప్లవ వాగ్గేయకారుడు గద్దర్ అని తెలిపారు. ఇప్పుడు భౌతికంగా కూడా లోకాన్ని వదిలివెళ్లాడని తెలిపారు. ఏమైనా విప్లవ సాంస్కృతిక రంగంలో ఒక చరిత్రను సృష్టించిన గద్దర్‌కు ఆయన విప్లవ జోహార్లు తెలిపారు.

కావలి ఎమ్మెల్యే దొంగ ఓటు ఆడియోపై ధ్వజమెత్తిన జనసేన

కావలి, ఆగస్టు 9 ప్రభాతవార్త కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నిర్వహించిన టెలికాన్ఫెరెన్స్‌లో బయటపడ్డ కావలి ఎమ్మెల్యే దొంగ ఓట్ల కుతంత్రంపై జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆళహరి సుధాకర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే పోకడలను దుయ్యబట్టారు. కావలి జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కావలి ఎమ్మెల్యేగా ప్రతాప్‌రెడ్డి రెండు సార్లు గెలిచి కావలికి చేసిందేమిలేదన్నారు. మూడో సారి మీరు ఎలాగూ ఓడిపోతారని దొంగ ఓట్ల ద్వారా గెలవాలని చూడటం ఎంతైనా సిగ్గుచేటన్నారు. ఈమధ్య తరచుగా పవన్‌కళ్యాణ్‌పై అరిగిపోయిన రికార్డులా ప్యాకేజి, ప్యాకేజి అంటూ మాట్లాడటం మంచిపద్ధతి కాదన్నారు. కావలి టికెట్ రాదని తెలుసుకున్న జగన్‌రెడ్డిని ప్రసన్నం చేసుకునేందుకే పవన్‌కళ్యాణ్‌ను తిడుతున్నారా అనేది అనుమానంగా వుందన్నారు. కావలి ఎమ్మెల్యేకి తెలియకుండా వైసిపి నాయకులు చాలామంది జనసేన క్రియాశీల సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. ఈసారి కావలిలో ఎన్ని కుట్ర, కుతంత్రాలు చేసినా ఎమ్మెల్యేగా ప్రతాప్‌కుమార్‌రెడ్డి గెలిచే ప్రసక్తే లేదని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయిబాబల్, కావలి అధికార ప్రతినిధి రుషికేష్, పవన్‌కళ్యాణ్ అధ్యక్షులు ఆలా శ్రీనాధ్‌లు మాట్లాడుతూ ఎంతోమందికి సేవ చేస్తూ రక్తదానం, కళ్ళ దానం, ఆక్సిజన్ ఉచితంగా అందిస్తూ సినీ కార్మికుల కోసం సొంత డబ్బుతో వైద్యశాల కడుతున్న మెగాస్టార్ చిరంజీవిపై అవాకులు చెవాకులు పేలడం వైసిపి నేతల నీచబుద్ధికి నిదర్శనమని దుయ్యబట్టారు. ఇకనైనా చిరంజీవిని విమర్శించడం స్పష్టి చెప్పకపోతే ప్రజలు బుద్ధిచెబుతారని హెచ్చరికలు చేశారు. దొంగ ఓట్లపై గెలిచేందుకు కుట్ర పన్నుతున్న కావలి ఎమ్మెల్యేకు రానున్న ఎన్నికలలో చెరమగీతం పాడాలని వారు కోరారు.

ఆధార ఆధారిత చెల్లింపుల వ్యవస్థపై ప్రశ్నించిన ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు సిటీ, ఆగష్టు 9, ప్రభాతవార్త ఉపాధి హామీ పథకంలో ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవ స్థ(ఏబీపీఎస్)పై రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్రానికి పలు ప్రశ్నలు వేశారు. ఆధార్ ఆధారిత చెల్లింపులతో ఉపాధి హామీ కూలీలు ఎ లాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని అడిగారు. ఉపాధి హామీ కూలీ వ్యక్తిగత ఖాతాను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్స్ ఆఫ్ ఇండియాతో అనుసంధానించడంలో ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత మంత్రిత్వ శాఖ ఎలా పరిష్కరిస్తుందో తెలియజేయాలని కోరారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి, మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి సమాధానమిస్తూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కింద జాబ్ కార్డుల ఆధార్ సీడింగ్ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఎంజీఎన్ఆర్‌జీఎస్‌లో పారదర్శకత పెరగడంతో పాటు డూప్లికేషన్, జాబ్ కార్డుల దుర్వినియోగాన్ని నిరోధించవచ్చన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థను 1 ఫిబ్రవరి, 2023 నుంచి తప్పనిసరిగా అమలు చేయాలని అన్ని రాష్ట్రాలకు సూచించామన్నారు. పలు రాష్ట్రాల అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకుని 2023 ఆగష్టు 31 వరకు చెల్లింపులను ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ లేదా నేషనల్ ఆటోమేటెడ్ క్లియరింగ్ హౌస్(ఎన్ఏసీహెచ్) మోడ్ ద్వారా నిర్వహించేందుకు మంత్రిత్వ శాఖ అనుమతించిందని వివరించారు. రాష్ట్రాలు సైతం ఆధార్ సీడింగ్ కోసం బ్యాంకుల ద్వారా ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. బ్యాంకులు ఎప్పటికప్పుడు ఉపాధి హామీ పథకం లబ్దిదారుల ఆధార్ నెంబర్లను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌పీసీఐ)లో నమోదు చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే ప్రాధాన్య క్రమంలో వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.

పాత వెల్లంటిలో మహాశక్తి

నెల్లూరు, ఆగష్టు 9,ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పాతవెల్లంటి గ్రామంలో మహాశక్తి రథయాత్ర కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మాజీ మున్సి పల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేను ఏ కార్యక్రమం చేపట్టినా మహిళల ఆశీస్సులు తీసుకొని ఆ కార్యక్రమాన్ని ప్రారంభించడం నాకు అలవాటన్నారు. అలాగే మీ ఆశీర్వాదం కోసం పాతవెల్లంటి గ్రామానికి వచ్చానని, మరలా 2024లో నన్ను శాసనసభ్యుడిగా ఆశీర్వదించండని కోరారు. నేను కష్టాలో ఉన్న వేళ నాకు అండగా నిలబడి ఇంత పెద్దఎత్తున పాతవెల్లంటి మహిళలు వచ్చి ఆశీర్వదించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్లపాలెం పీఏసీఎస్ చైర్మన్ కుండా మురళీరెడ్డి, కుండా సురేష్‌రెడ్డి, ఉప సర్పంచ్ కోట శ్రీనివాసరెడ్డి, వన్నం ఎర్రయ్య, పాదర్తి ప్రసాద్, పాదర్తి మురళి, ఆదిశేషయ్య, గుడి మహేషన, రావూరు శ్రీనివాసులు, గుడి శ్రీనివాసులు, రామాంజనేయులు, పాదర్తి నరసింహులు, పాదర్తి వ న్తాస్తెయ్య, గుడి ప్రభాకర్, రావూరు రత్నం, వాకాటి పెంచల నారాయణ, బండి పరందామయ్య, గుంజి రవి, పాదర్తి రవణమ్మ, పెట్లూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కామాక్షికి కళ్ళ ఆపరేషన్ చేయించిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు, ఆగష్టు9, ప్రభాతవార్త-వైద్యం పాత వెల్లండి గ్రామంలో కళ్ళులేని కామాక్షికి ఇటీవల దగ్గరుండి ఆపరేషన్ చేయించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి. పాత వెల్లండి గ్రామంలో బుధవారం పర్యటన సందర్భంగా అక్కడ ఉద్వేగ వాతావరణం నెలకొంది. చూపు లేక ఇబ్బందులు పడుతున్న నెల్లూరు రూరల్ పాత వెల్లండి గ్రామానికి చెందిన కామాక్షమ్మకు ఇటీవల నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దగ్గరుండి ఆపరేషన్ చేయించిన సంగతి తెలిసిందే. మహిళ శక్తి చైతన్య యాత్రలో భాగంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాత వెల్లండి గ్రామంకి వచ్చిన సందర్భంగా కామాక్షమ్మ ఎమ్మెల్యే వద్దకు వచ్చి తన కృతజ్ఞతలు తెలియజేసింది. రెండు కళ్ళులేని తనకు చూపులే తీసుకొచ్చి తన జీవితంలో వెలుగులు నింపారని ఆనందంభాష్పాలతో తెలియజేసింది. దీంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కామాక్షమ్మ ఏం చేస్తున్నావు అని అడగ్గా ఇటీవల తన తండ్రి చనిపోయాడని, జీవనోపాధి తనకు మరొక సహాయం చేయాలని కోటంరెడ్డికి విజ్ఞప్తి చేసింది. దీంతో ఆయన వెంటనే స్పందించి జీవనోపాధి సహాయం అందించి ఎటువంటి అవసరమైన తాను ముందుండి చేస్తానని హామీ ఇచ్చారు. పాత వెల్లండి గ్రామస్తులు ఎమ్మెల్యే ఔదార్యతను మెచ్చుకున్నారు.

19ఏళ్ల లోపు పిల్లలకు నులిపురుగుల మాత్రలు వేయాలి

నెల్లూరు, ఆగష్టు9, ప్రభాతవార్త-వైద్యం ఏడాదినుర లోపు పిల్లలకు 1రమాత్రా, 19 ఏళ్లలో పిల్లలకు ఒక మాత్ర మధ్యాహ్న భోజనానంతరం అల్బెండోజోల్ నమిలి మింగించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి డాక్టర్ ఎం.పెంచలయ్య సూచించారు. బుధవారం సంతపేటలోని భీమండి కార్యాలయంలో నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా నులిపురుగుల గోడపత్రికను పెంచలయ్య ఆవిష్కరించారు. చిన్న పిల్లల్లో రక్తహీనతను నివారించేందుకు ఈ మాటలను తప్పనిసరిగా వేయాలని సూచించారు. పనుల్లో భాగంగా ఈ మాటలను తప్పనిసరిగా వేయాలని సూచించారు. పనుల్లో భాగంగా 5.63 లక్షల మంది పిల్లలకు ఈ మాత్రలను వేయడం జరుగుతుందన్నారు. అనారోగ్య కారణాలతో మాటలు మిగిలిన వారికి ఈనెల 17న మ్యాప్ రౌండప్‌లో మందులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్, సుధీర్, హరిచంద్ర, సతీష్, బి.శ్రీనివాసరావు, నాగార్జునరావు, ఏఎంఒ తదితరులు పాల్గొన్నారు.

హిట్లర్‌ను తలపిస్తున్న జగన్

నెల్లూరు, ఆగష్టు 9, ప్రభాతవార్త -వైద్యం జగన్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల రాష్ట్రం హిట్లర్ ము సోలిన్ల రాక్షసత్వం కంటే జగన్ రాక్షసత్వం మించి పోయిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి విమర్శించారు. బుధవారం నగరంలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శ్రీనివాసులురెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ఏమి మాట్లాడినా ఏమి చేసినా తాను పట్టించుకోమని అయితే మా నేతైన చంద్రబాబునాయుడును ఏమైనా అంటే ఊరుకోమని ఆయన హెచ్చరించారు. నాలుగు రోజల నాడు చంద్రబాబునాయుడు పుంగనూరులో పర్యటిస్తున్న సమయంలో చేత కాని దద్దమ్మయిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులను చంద్రబాబునాయుడు పైకి ఉసిగొల్పి ఆయనపై రాళ్లు దాడి చేయడం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతకానితనానికి నిదర్శనం అన్నారు. చంద్రబాబునాయుడుకి జట్కాటగిరిసెక్యూరిటీ కాపాడకపోతే ఆయన పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు చేరుకొని తిరిగి పెద్దిరెడ్డి అనుచరులపై దాడులకు దిగడంతో వైసీపీ నాయకులు కార్యకర్తలు వెనుక దగ్గరన్నారు. ఈ తరుణంలో పోలీసులు కలగజేసుకొని టీడీపీ నాయకులపై భౌతిక దాడులకు పాల్పడటం దారుణమని హెచ్చరించారు. వైసీపీ కార్యకర్తలు వ్యవహరిస్తున్న జిల్లా ఎస్పీ రిషిత్ చేతకానితనంతో చంద్రబాబునాయుడుపై ఒక పెద్దాయన చేత 307 కేసు నమోదు చేయించడం ఎస్పీ చేతకానితనానికి నిదర్శమన్నారు. ఎస్పీకి వైసీపీపై ప్రేమ ఉంటే తక్షణమే పోలీసు డ్రస్ విడనాడి వైసీపీలో చేరాలని అన్నారు. చంద్రబాబు పర్యటన వివరాలు పోలీసులకు ఇవ్వడం జరిగిందని, అయినా కూడా పెద్దిరెడ్డి అనుచరులతో ఇలాంటి భౌతికదాడులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. జగన్‌కి దమ్ము ధైర్యం ఉంటే చంద్రబాబునాయుడిని టచ్ చేయాలని, టచ్ చేస్తే నో పోలీసు అని, ఎక్కడికక్కడ టీడీపీ నాయకులు, కార్యకర్తలు నీ ప్లెక్సీలను ధ్వంసం చేస్తారని జగన్ నువ్వు జాగ్రత్తగా ఉండాలంటూ కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.ఈ సమావేశంలో నగర అధ్యక్షులు మామిడాల మధు, జిల్లా ప్రతినిధి కుమార్, బాలాజీ, పసుపులేటి మల్లికార్జున్, బ్రహ్మం చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డిని పరామర్శించిన సిపిఐ కార్యదర్శి దామా

కావలి, ఆగస్టు 9 ప్రభాతవార్త మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిని సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామా అంకయ్య పరామర్శించారు. బుధవారం అల్లూరులోని విష్ణు నివాసానికి ఆయన వెళ్లి పరామర్శించారు. కాలికి గాయమై శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఆయనతో కొంతసేపు ముచ్చటించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విష్ణు అనుయాయులు అనంతరాజు కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

ఆత్మకూరు,ఆగస్టు9ప్రభాతవార్త:ఆత్మకూరు మండలం కరడంపాడు గ్రామానికి చెందిన పఠాన్‌జిలానీబేగంకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 55వేల రూపాయల చెక్కును బుధవారం నెల్లూరులోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి అందజేశారు. కరటంపాడుకు చెందిన పఠాన్ మహబూబ్‌ఖాన్ భార్య జిలానీబేగం మోకాళ్ళ శస్త్ర చికిత్స చేయించుకుంది. ఆర్థిక పరిస్థితి బాగాలేని కారణంగా ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేయించాలని మండల నాయకుల ద్వారా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి తెలపడంతో ఆయన స్పందించి సిఎం సహాయనిధిని మంజూరు చేయించి చెక్‌ను అందజేశారు. ఈకార్యక్రమంలో జెసిఎస్ కోఆర్డినేటర్ వల్లభనేని రాజేంద్రనాయుడు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

కోవూరు, ఆగస్టు9 ప్రభాతవార్త : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయలు ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఎల్‌డీవో వసుమతి అన్నారు. కోవూరులోని పెళ్లకూరు కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ ఈ కేంద్రంలోని చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తేనే వారు సక్రమంగా కేంద్రానికి వస్తారన్నారు. అదేవిధంగా గర్భవతులకు, బాలింతలకు ఆరోగ్య పరమైన విషయాలపై అవగాహన కల్పించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధిక అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

ఓటరు నమోదు కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలి

కోవూరు, ఆగస్టు9 ప్రభాతవార్త : ఈ నెల 27వ తేది వరకు జరిగే ఓటరు నమోదు పరిశీలన కార్యక్రమాన్ని పారదర్శకంగా నమోదు చేయడమే కాకుండా బీఎల్‌వోలలో మరింత అవగాహన పెంచేలా తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలుగుగంగ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజారామ్ ప్రేమ్‌కుమార్ అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన తహసీల్దార్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఓటర్ల నమోదు పరిశీలన కార్యక్రమానికి వలంటీర్లను ఎవరినీ రాకుండా బీఎల్‌వోలే ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయాలన్నారు. బీఎల్‌వోలు కూడా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేపట్టే ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల తహసీల్దార్లు ఎం. పద్మజ, సీహెచ్ సుబ్బయ్య, ఈ. రమేష్, పి. సుధీర్, శ్యామ్ సుందర్‌రాజు, తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి ఏ పథకం ప్రవేశపెట్టినా అది చరిత్రే

కోవూరు, ఆగస్టు9 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయన మదిలో నుంచి వచ్చే ఏ పథకం అయినా ఒక చరిత్రే అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరు పంచాయతీ పరిధిలోని లోక్ సింగ్ వీధి, కన్యకాపరమేశ్వరి దేవస్థానం వీధి, బజార్ సెంటర్‌లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ప్రభుత్వం ద్వారా ఎంతమేర లబ్ధి కలిగిందో తెలుసుకునేందుకు అవకాశం కలిగిందన్నారు. అదేవిధంగా ఏమైనా సమస్యలు ఉంటే స్వయంగా తెలుసుకునేందుకు కూడా అవకాశం కలిగిందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి చిరస్థాయిగా నిలిచిపోయారని, మరలా ఆయనే ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు.

నెల్లూరు జిల్లా మాదిగలకు ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

నెల్లూరుటౌన్, ఆగస్టు 9, ప్రభాతవార్త: జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పడినప్పటి నుండి ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా ఎస్సీలోని ఒకే సామాజిక వర్గానికి కేటాయిస్తున్నారని, అందువలన ఇప్పటి నుంచి నెల్లూరు జిల్లా మాదిగలకు ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా ఇవ్వాలని సీమాంధ్ర ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక వర్కింగ్ ప్రెసిడెంట్ పందిటి సుబ్బయ్య డిమాండ్ చేశారు. బుధవారం నెల్లూరు నగరంలోని అంబేద్కర్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కోసం పోరాటంపై జిల్లా కేంద్రమైన నెల్లూరులో ఈ నెల 20న మాదిగల చైతన్య ర్యాలీ భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 52 లక్షల మంది మాదిగలు ఉన్నారని, నెల్లూరు జిల్లాలోనే 4 లక్షల పైచిలుకు మాదిగలు ఉన్నప్పటికీ మాదిగల భవిష్యత్తు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో మాదిగలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించే పార్టీకే తమ పూర్తి స్థాయి మద్దతు ఉంటుందని ప్రకటించారు. చట్టసభల్లో మాదిగ సమస్యలపై ప్రాతినిధ్యం వహించేందుకు ఒక్కరూ లేరని, అందువలన కనీసం 20 శాసనసభ స్థానాలు, 4 ఎంపీ స్థానాలతో పాటు ఎమ్మెల్సీ తదితర నామినేట్ పోస్టులు కూడా మాదిగలకు అధిక శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల్లో రాజకీయ పార్టీ నాయకులు ఊహించని విధంగా మాదిగలు చరిత్రనే తిరగరాయాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత దక్కడంలేదన్నారు. ఈ నెల 20వ తేదీన తలపెట్టిన మాదిగల రాజకీయ చైతన్య ర్యాలీలో రాజకీయాలకతీతంగా మాదిగలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నేతలు బద్దిపూడి వెంకటరావు, కనకేశ్వరరావు, కలిగిలి వెంకటరమణయ్య, తాటిపర్తి రఘు, షేక్ రియాజ్, సూరి, చిన్నయ్య, ఎద్దల ప్రసాద్, ఇందురుపల్లి మల్లికార్జున్, కామేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాంతకమైన రోగికి అరుదైన శస్త్రచికిత్స

నెల్లూరు ఆగస్టు 9, ప్రభాతవార్త-వైద్యం అత్యధికంగా సూపర్ వాజ్‌మోల్ తాగి ప్రాణాంతకంగా మారిన నగరానికి చెందిన ఒక రోగికి అరుదైన శస్త్రచికిత్స చేసి ప్రాణాలను కాపాడామని మెడికవర్ ఆసుపత్రి వైద్యుడు రవీంద్రరెడ్డి తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను రవీంద్రరెడ్డి బుధవారం నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రరెడ్డి మాట్లాడుతూ నగరానికి చెందిన 26ఏళ్ల వ్యక్తి మానసిక పరిస్థితి సరిగాలేక తీవ్ర ఒత్తిడితో ఆత్మహత్య చేసుకునేందుకు సూపర్ వాజ్‌మోల్ ద్రావకాన్ని 250ఎంఎల్ తీసుకున్నాడని వివరించారు. సకాలంలో గుర్తించిన కుటుంబసభ్యులు మెడికవర్ ఆసుపత్రికి తీసుకొచ్చారన్నారు. అప్పటికే రోగి పరిస్థితి చాలా ప్రమాదకరంగా మారిందన్నారు. ఆ పరిస్థితిలో మొహము, గొంతు వాపులాంటివి లక్షణాలు వచ్చాయన్నారు. కుటుంబసభ్యుల కోరిక మేరకు ఈ కేసును ఒక ఛాలెంజ్‌గా తీసుకున్న తాము తగ్గిన ఆక్సిజన్ లెవల్స్‌ను యధాస్థానానికి తీసుకొచ్చామన్నారు. ముఖం, గొంతు వాపులను తగ్గించి, ప్రాణాపాయస్థితిలో ఉన్న అతని ప్రాణాలను కాపాడగలగామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైద్యులు కౌశిక్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, మెడికవర్ యాజమాన్యం, నర్సింగ్, ఆసుపత్రి సిబ్బందికి బాధితుడి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు.

ఎమ్మెల్యే మేకపాటిని కలిసిన ఎన్‌జిఒ సంఘ నాయకులు

ఆత్మకూరు,ఆగస్ట్9ప్రభాతవార్త: 21,22తేదీల్లో విజయవాడలో ఎపి ఎన్‌జిఒ మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలకు హాజరు కావాలంటూఎపి ఎన్‌జిఒ సంఘనాయకులు బుధవారం ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి హాజరు కానున్న ఈమహాసభలకు సంబంధజంచి వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. రెండురోజులపాటు జరిగే మహాసభలకు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌జిఒ మహాసభలకు తప్పక హాజరవుతానని ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఎపి ఎన్‌జిఒ సంఘ నాయకులు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని శాలువాలు , పూలబొకేలతో సత్కరించారు. ఎపి ఎన్‌జిఒ సంఘ ఆత్మకూరు తాలూకా అధ్యక్షులు బి.శైలజ, ప్రధాన కార్యదర్శి బి.చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.శ్రీధర్‌రావ్, ట్రెజరర్ బి.సుప్రియ, అసోసియేట్ అధ్యక్షుడు ఆర్.వి.సుబ్బయ్య, ఉపాధ్యక్షుడు కె.ఉత్తయ్య, రామకృష్ణ, బషీరా, భాగ్యమ్మ, నర్సింహులు, శ్రీనివాసులు,వైసిపినాయకులు మహ్మద్ ముజిబుల్లా పాల్గొన్నారు.

సర్పంచ్‌లు పార్టీలకతీతంగా ధర్నాలో పాల్గొనాలి

నెల్లూరు, ఆగష్టు 9, ప్రభాతవార్త-వైద్యం వైసీపీ ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ విడుదల చేసిన 14,15వ ఆర్థిక యసంఘం నిధులను గ్రామ సర్పంచ్‌ల ఖాతాల్లోకి విడుదల చేయకుండా పక్కదారి మళ్లించడం దారుణమని బీజేపీ జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్, రాష్ట్ర నాయకులు ఆర్ దివిల్సన్లు ఆరోపించారు. బుధవారం నగరంలోని రామమూర్తి నగర్‌లో ఉన్న బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు భరత్‌కుమార్ అధ్యక్షతన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్, విల్సన్‌లు మాట్లాడుతూ దేశానికి స్వరాజ్యం రావాలంటే గ్రామాలు అభివృద్ధికిలోకి రావాలని తెలిపారు. అభివృద్ధి కోసం నరేంద్ర మోదీ వేలాది కోట్ల రూపాయలను పంచాయతీలకు నిధులను విడుదల చేశారన్నారు. అయితే ఆ నిధులను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పక్కదారి మళ్లించారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇతరులను రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షురాలు ఆయిన పురందేశ్వరి ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు నేరుగా వారి ఖాతాల్లో ఆర్థిక సంఘం నిధులను జమ చేయాలని ఆలోచనతో 10వ తేదీన ధర్నా కార్యక్రమాన్ని బీజేపీ ఆధ్వర్యంలో చేపడుతున్నామని అన్నారు. ఈ మహాధర్నా నిరసన కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని సర్పంచ్‌లందరూ ఏకమై పాల్గొనాలన్నారు. నగరంలోని వీఆర్సీ గ్రౌండ్‌లో నుండి కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని బీజేపీ రాష్ట్ర నాయకులు మండల కేంద్ర, గ్రామ నాయకులు అందరూ భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రతి కుటుంబంపై పది లక్షల అప్పులు చేశాడన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు పది లక్షల కోట్లు అప్పు చేశారని అప్పు తీర్చేందుకు దాదాపు 30 సంవత్సరాల పైనే పడుతుందన్నారు. నాలుగేళ్లలో జగన్ చేసిన అప్పులతో రాస్తాం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీల కార్పొరేషన్ నిధులను సైతం దారి మళ్లించి వారిని వారి కుటుంబాలను ఆర్థికంగా చితికిపోయేలా చేసిన ఘనుడు జగన్ అన్నారు. దేశంలో ఇలాంటి సీఎంని చూడబోమని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి రేటు తీవ్ర ఆస్థయిలో పడిపోయిందన్నారు. దేశానికి పట్టికొమ్మలైన గ్రామాలకు కేంద్ర నిధులను ఇవ్వకుండా వాటిని నిర్వీర్యం చేశారన్నారు. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొగరాల సురేష్, కుడుముల గిరికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేల తల్లికి వందనం.. వీరులకు అభివందనం

కోవూరు, ఆగస్టు9 ప్రభాతవార్త : కోవూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం నేలతల్లికి నమస్కారం.. వీరులకు వందనం సంబంధించి నా భూమి నాదేశం కార్యక్రమంలో భాగంగా దేశ స్వాతంత్ర్యం కోసం మిలటరీలో పనిచేసిన వీర జవాన్లకు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేతుల మీదుగా శాలువా పూలమాల మెమెంటోతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఈ మంచి కార్యక్రమాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆజాద్ కీ అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో కూడా విరివిగా మొక్కలు నాటాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. మొక్కలు జీవకోటికి ప్రాణవాయువును అందిస్తాయని, పర్యావరణ పరిరక్షణకు గానూ ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీడీవో శ్రీహరి పంచప్రాణ ప్రతిజ్ఞను నిర్వహించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మిలటరీలో పనిచేసి పదవీ విరమణ చేసిన వీర జవాన్లు ఎల్. వెంకటేశ్వర్లు, డి. విజయ్ కుమార్, ఎస్‌కే గౌస్